Andhra Jyothy    Dt- 20/05/23



# సిరివెన్నెల రసవాహిని పుస్తకావిష్కరణ

రవీంద్రభారతి, మే 19(ఆంధ్రజ్యోతి): సినీగీతం శైలిని మార్చిన గొప్ప రచయిత సిరివెన్నెల సీతారామ శాస్త్రి అని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా.కేవీ.రమణాచారి అన్నారు. శుక్రవారం రవీంద్రభారతిలో కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో డా.పైడిపాల పరిశోధనాత్మక రచన సిరివెన్నెల రసవాహిని (సినీ గీత విశ్లేషణ) పుస్తకావిష్కరణ సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రమణాచారి పుస్తకాన్ని ఆవిష్కరించి సన్‌షైన్స్ హాస్పిటల్స్ అధినేత డా.ఎ.వి.గురువారెడ్డికి తొలి పుస్తకాన్ని అందజేశారు.



పుస్తకావిష్కరణలో రమణాచారి, ఎన్.వి.ఎస్. రెడ్డి తదితరులు

అనంతరం రమణాచారి మాట్లాడుతూ సిరివెన్నెల పేరిట పుస్తకాన్ని రచించిన గురువారెడ్డికి అంకితమివ్వ డం ఆనందకరమన్నారు. భారతీయతను పునికిపుచ్చుకున్న సిరివెన్నెల గొప్ప పా టలను సృష్టించారని అన్నా రు. మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి మాట్లాడుతూ సిరివెన్నెలతో ఉన్న సాన్నిహిత్యాన్ని పంచుకున్నారు. అద్భుత గీతాల్ని అందించి అమరుడు సిరివెన్నెల అని కొనియాడారు. దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలుగు సినిమా చరిత్రలో అద్భుతమైన గీతాలందించిన ఘనత సిరివెన్నెలదని అన్నారు. శుభలగ్నం సినిమాలో మంచి పాటలు రాశారని గుర్తుచేశారు. ఆయనతో కలిసి పనిచేయడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో తోటపల్లి సాయినాథ్, మద్దాళి రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.